
Andhra Desa Devalayala Vaibhavamulu

By Sri Thimma Raju Venkata Siva Rao



ప్రథమ ముద్రణ :
1981

వెల :
అమూల్యం

ప్రతులకు :
టి. వి. శివరావు
మహోదయ
శ్రీకాకుళం

ముద్రణ :
మహోదయ
పవర్ ప్రెస్
శ్రీకాకుళం
532 001

ఫోన్ : 498

కృతజ్ఞత

This book is printed with the financial assistance of the Tirumala Tirupati Devasthanam under their scheme.

"Aid to publish Religious Books"

హిందూ ధర్మరక్షణ సంస్థ అనే పేరుతో తిరుమల తిరుపతి దేవస్థానంవారు ఆధ్యాత్మిక ప్రచారంగల పుస్తకాలు ప్రచురించడానికి ఆర్థిక సహాయం అందించడం ముదావహం, అంతేకాదు, భగవద్గీతా గ్రంధాన్ని ప్రచురించి ఒకరూపాయి ఖరీదుకి ప్రజలకు అందించడం ఒకగొప్ప విషయం. ప్రజలు చదివి. విజ్ఞానాన్ని సముపార్జించుకునే అనేక గ్రంధాలు ప్రచురించి జనసామాన్యానికి అందుబాటులో ఉండేలా తక్కువ ఖరీదుపెట్టి, ఆధ్యాత్మిక ప్రచారంచెయ్యడం అనన్యమైనది - అద్వితీయమైనది.

ఈ "దేవాలయాల వైభవం" ప్రచురించడానికి ఆర్థిక సహాయాన్ని అందించిన శ్రీ టి. టి. డి. వారికి కృతజ్ఞతలు. మిగతా దేవస్థానములవారు (తిరుపతివలె రాబడిలేకపోవచ్చు) యింకా యితర సాంస్కృతిక, సాహిత్య సంస్థలు, టి. టి. డి. ని ఆదర్శంగా పెట్టుకొని, ఈవిధంగా తక్కువ ఖరీదు గల ఉద్గ్రంధాలను ప్రచురించి, ఆధ్యాత్మిక జ్యోతిని ప్రసరింపచెయ్యాలి.

ఆంధ్ర దేవాలయాల వైభవం - A. I. R., Visakha లో కొంత భాగం ప్రసారమైంది. ఈ కథా సంగీతం - ఇందులోని పాటలు అనేకచోట్ల అనేక క్షేత్రాలలో గానంచేయబడ్డాయి.

ఇందులోని నాలుగు పాటలు H. M. V. సంస్థవారు రికార్డుగా రూపొందించి "ఆ రా ధ న" అని పేరుపెట్టి, జనప్రవేశ మహోత్సవం జరిపించారు,

ఇందులోని పాటలకేగాక, నేను రాసిన సుమారు వందకుపైగా పాటలకు సంగీతం సమకూర్చిన మిత్రుడు. సంగీత దర్శకుడు బండారు చిట్టిబాబు,

ఆంధ్ర దేవాలయాల వైభవంలో ఏ దేముణ్ణి కొలిచినా, మరి ఏ యితర దేముణ్ణి తరించాలని పూజించినా, ఒకే ఒక మహోజ్వల సందేశం ప్రతిధ్వనిస్తుంది.

మతములు ఎన్నైనా ధర్మం ఒక్కటే
దారులు ఎన్నైనా గమ్యం ఒక్కటే
భాషలు ఎన్నైనా భావం ఒక్కటే
దీప్తులు ఎన్నైనా వెలుగు ఒక్కటే

ఒకే ప్రపంచం - ఒకే కుటుంబం
నిలవాలి - మెలగాలి
ప్రేమసాధనే - సత్యశోధన
సత్యశోధనే - దైవదర్శన.

— టి. వి. శివరావు
రచయిత.

శ్రీ

ఆంధ్ర దేవాలయాల వైభవము

నీవు కుర్చీని చెయ్యగలవు, మేజాను చెయ్యగలవు, కాని కర్రను చెయ్యలేవు. కర్రను చేసినవారెవరు ?

తెలుపు, నలుపు, గోధుమ, నీలి వివిధ వర్ణముల్లో అనేక రంగుల్లో ఆవులుండవచ్చును. కాని ప్రతి ఆవు యిచ్చేది తెల్లటి పాలు. దీనికి కర్త ఎవరు ? అదే మనకు అతీతమైనశక్తి. దైవము.

జ్ఞానులు శరీరాన్ని మనసును బుద్ధిబలంచే బంధించి దేముణ్ణి కొలిచి తరిస్తారు. పామరజనం దేవాలయాల్లో దేముణ్ణికొలిచి తరించడానికి పూజిస్తారు.

దైవానికి అనేకమైనపేర్లు. ఒకొక్క పేరుతో ఒకొక్క దైవంలేడు. ఈ పేర్లు దైవానికి బిరుదులు. అల్పమానవుడు మహత్తరమైన దేముణ్ణి అనేకానేకమైన పేర్లుతో అభివర్ణిస్తూంటాడు. అందుకే అనేకమైన దేముళ్ళపేర్లుతో దేవాలయాలు నిర్మింపబడుతున్నాయి.

దేవాలయాలు ఆధ్యాత్మిక చరిత్రకు విజ్ఞానకేంద్రాలు దేవాలయాలు భగవంతుణ్ణి అన్వేషించడానికి మార్గాలు చూపే విశ్వవిద్యాలయాలు. కాని ప్రపంచమే ఒక మానవ విశ్వవిద్యాలయం విశ్వజగత్తుకు కనిపించిన అధ్యాపకుడు ప్రత్యక్షదైవము సూర్యభగవానుడు.

పాట

ప్రభాత ప్రాంగణాన విశ్వరథం అదిగో
ప్రభాకరుడరుదెంచెను - స్వర్ణకాంతి కనిపించెను

రథంలోని సూర్యుడు - విశ్వానికి వీరుడు
కనిపించే దైవము - కనులముందు కదిలెను
విశ్వమంత పయనిస్తే - విశ్రాంతికి అరసవిల్లి
అరసవల్లి నీ నిలయం - అందరి దేవాలయం

ప్రభాకరుని ప్రదర్శన - రథసప్తమి నిదర్శన
ఉదయభాను కిరణం - స్వామిపాదాలతాకును

విశ్వరథం విశ్వరథం సప్తసప్తి మహారథం
మహారథం మహారథం మహాపథం పట్టింది
గగనమంత కాంతులతో మెరిసింది
భువనమంత వెలుగులతో నిండింది
సూర్యనారాయణ - వేదపారాయణ - ప్రత్యక్షదైవమా

శ్రీకాకుళంలో అరసవల్లి సూర్యదేవాలయం చరిత్ర 7వ శతాబ్దం నాటిగాధ. ఆనాడు హర్షవర్ధుని కొలువులోనున్న సుయూరుడు అంధుడు నూరు శ్లోకములతో సూర్య భగవానునిప్రార్ధించి నేత్రదృష్టి పొందగల్గాడు. ఆనాడేకాదు సూర్య దేవుని సేవించి తరించినవారు ఇటీవలకూడా ఉన్నారు. గోదావరిజిల్లాలో ఇరువది ఏండ్ల యువకుడు కుష్టురోగంచే బాధపడుతూ ఎందరు డాక్టర్లనిచూచినా - ఎన్నిమందులు సేవించినా జబ్బుకుదరక నిరాశుడై కాశీవెళ్లి గంగానదిలోనికి దూకి ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించగా - ఒక సన్యాసి కనిపించి - ఆంధ్రదేశము నుండి వచ్చినవాడివిగదా అరసవల్లివెళ్లు సూర్యనారాయణ స్వామివారిని 40 రోజులు ప్రదక్షణాలతో సూర్యనమస్కార ములతో సేవించినచో నీజబ్బు నయమవుతుందని చెప్పగా ఆ యువకుడు సూర్యభగవానుని సేవించి ఆరోగ్య వంతుడయ్యెను ఆరోగ్యప్రాప్తికి ఐశ్వర్యలబ్ధికి అన్నిజాతులు వారు పూజిస్తూన్న దైవం సూర్యభగవానుడు త్రిమూర్తి స్వరూపుడు -

సత్యం -

శివం -

సుందరం -

— పాట —

సత్యం - శివం - సుందరం
త్రిమూర్తి స్వరూపా - త్రిభువనదీపా
ప్రసరించుము స్వర్ణకాంతి ప్రసాదించుము ఆరోగ్యభాగ్యం
అరసవల్లిలో వెలసినస్వామి - నీకిదే నమామి

ఉదయభానుడా - బ్రహ్మస్వరూపుడా
నాలుగు వేదాల రాగాలు - విశ్వవిపంచినాదాలు
అరుణారుణకిరణాలు - అనంతకోటి భావాలు
జగతికి భాస్వంతం - జనులకు చైతన్యం

మధ్యాహ్నమార్తాండుడా - మహేశస్వరూపుడా
ప్రచండ జ్వాలలు - ప్రభావలీలలు
జటాజూటికావిహారం - సౌరజ్వలన ప్రభావం
జగతికి కల్యాణం - జనులకు కమనీయం

సంధ్యాభానుడా - విష్ణు స్వరూపుడా
శోణిత కాంతిసుమం - శోభిత శాంతిమయం
జగద్రక్షకా - ప్రపంచపోషకా
జగతికి నిత్యం - జనులకు సత్యం

సత్యం - బ్రహ్మ
శివం - మహేశా
సుందరం - విష్ణు

భయపడి వెంటనే తిలోత్తమను పిలిచి శ్రీకూర్మంనకుపోయి అచ్చట ఆతేజస్సుకు కారకుడైన ఆభక్తుని భ్రష్టునిచేయమని ఆజ్ఞాపించెను. తిలోత్తమ శ్రీకూర్మంవచ్చింది. శ్వేతచక్రవర్తి భక్తిని మెచ్చుకొని శ్రీకూర్మనాథుని మహాత్యమునుతెలిసికొని ఆ స్వామియెదుట నాట్యంచేస్తూ అచ్చటనేఉండిపోయింది.

— పాట —

అందాల భామను నేను
బంగారు బొమ్మను నేను
నాలో భక్తుంది రక్తుంది నినుకొలిచే శక్తుంది
కరుణించవా నాథా శ్రీకూర్మనాథ

జతి

మదిలోన లేచాయి మధురభావాలు
అవి నినుపూజించే పరిమళ కుసుమాలు
నాలో వయస్సుంది - సొగస్సుంది - నినుకొలిచే మనస్సుంది
కరుణించవా నాథా శ్రీకూర్మనాథ

జతి

తపస్సేదో భగ్నంచేయగవచ్చాను
మనస్సేమో లగ్నమైనది నీలోన
నీదరిచేరాను - మైమరచి నిల్చాను
కరుణించవా నాథా శ్రీకూర్మనాథ.

శ్రీ మహావిష్ణువు వారి దశావతారముల్లో రెండవ అవతారమైన కూర్మనాథుడు పశ్చిమదిశగా వెలయడం ఒక అపూర్వవిశేషం. బలరాముడు శ్రీకూర్మంవచ్చి దర్శించగా ప్రజలు అతనిని దర్శించి మేము కాశీవెళ్లి గంగానదిలో స్నానంచేయుట కష్టం మాకు గంగవంటి జలమును ప్రసాదించమనివేడగా బలరాముడు శ్రీ కూర్మ నా థు ని ప్రార్థించి నాగలితో భూమిని కొట్టగా గంగఉద్భవించింది - ఆ గంగయే లాంగుల్యానది - నాగావళి ఇటువంటి సంఘటనలతో మహాత్యములతో శ్రీకూర్మనాథస్వామివారి చరిత్ర విన్నకొలదీ వినాలనే ఉంటుంది - శ్రీకూర్మం ఆలయంలోనికివెళ్ళి స్వామివారిని చూస్తూంటే -

- పాట -

శ్రీకూర్మ కమఠపతి ఏమని వర్ణింతు
ఎంతవేడినా - ఎంతపాడినా
ఎరుగలేకున్నాను నీ మహిమలు
ఒకొక్క చూపులో ఒకొక్కరూపంలో
కనిపింతువేమి - పులకింతువేమి
మురారివో - ముక్కంటివో
ఎరుగలేకున్నాను
ఇలలో ధర్మము - స్థాపించాలని
ఎన్నోరూపులు దాల్చావు
ఉర్విని ధరించి రక్షించావు శ్రీకూర్మనాథ
అపురూప సౌందర్యం - నీదివ్యరూపం.

మరికొంచెం దూరం వెళితే శ్రీకాకుళానికి 8 మైళ్ళ దూరంలో శ్రీ కూర్మ దేవాలయం కనబడుతుంది - ఆలయంలోని శిల్పం ఆకర్షణీయమైనది - ఆలయంలో స్థంభాలను పరికిస్తే ఒక స్థంభాన్ని పోలిన శిల్పం మరొక స్థంభానికి వుండదు. శ్రీ కూర్మనాధస్వామివారిగురించి చరిత్ర ఎంతోవుంది. కాని చరిత్రలో వారి దివ్య శక్తి తెలుసుకోవడమే ఒక విశేషం.

దక్షిణ సముద్రతీరమున శ్వేతాచలమనే పర్వత ప్రాంతమునకు శ్వేత చక్రవర్తి రాజు, ఆయన భార్య మహాభక్తురాలు, ఏకాదశినాడు ఆమె వ్రతముచేయుచున్నది ఆ సమయమున శ్వేతచక్రపర్తి వ్రతసిష్టను భంగంచేయ తలపెట్టి ఆమె అంతఃపురమునకు వెళ్ళెను. రాణి యిది తెలుసుకొని వ్రతముచెడునని భయపడి వనితాగృహమునకు పరుగిడెను. శ్వేతుడు వెంబడించెను. రాణి శ్రీహరిని ప్రార్థించగా రాణికిని చక్రవర్తికిమధ్యన గంగ ఉద్భవించగా రాణిభక్తికి ఆశ్చర్యపడి తన చర్యకు సిగ్గుపడి శ్వేతుడు ఆ గంగా తీరాన్ని తపస్సుచేసెను. శ్వేతుని తపస్సుకు శ్రీ మహావిష్ణువు సంతసించి శ్రీ కూర్మనాధుడై ప్రత్యక్షమయ్యె.ను శ్రీహరి ఆజ్ఞను శిరసావహించి అచ్చట మనోహర భవనము, విమానము శ్వేతరాజు నిర్మించగా ఆ భవనము నుండి ఒక మహాతేజస్సు బయలుదేరింది. ఇంద్రుడు ఈ తేజస్సునుగురించి విని తన పదవి తొలగిపోవునని

ుపడి వెంటనే తిలోత్తమను పిలిచి శ్రీకూర్మంనకుపోయి
్పుట ఆతేజస్సుకు కారకుడైన ఆభక్తుని భ్రష్టునిచేయమని
ాపించెను. తిలోత్తమ శ్రీకూర్మంవచ్చింది. శ్వేతచక్రవర్తి
ని మెచ్చుకొని శ్రీకూర్మనాధుని మహాత్యమునుతెలిసికొని
స్వామియెదుట నాట్యంచేస్తూ అచ్చటనేఉండిపోయింది.

— పాట —

అందాల భామను నేను
బంగారు బొమ్మను నేను
నాలో భక్తుంది రక్తుంది నినుకొలిచే శక్తుంది
కరుణించవా నాధా శ్రీకూర్మనాధ

జతి

మదిలోన లేచాయి మధురభావాలు
అవి నినుపూజించే పరిమళ కుసుమాలు
నాలో వయస్సుంది - సొగస్సుంది - నినుకొలిచే మనస్సుంది
కరుణించవా నాధా శ్రీకూర్మనాధ

జతి

తపస్సేదో భగ్నంచేయగవచ్చాను
మనస్సేమో లగ్నమైనది నీలోన
నీదరిచేరాను - మైమరచి నిల్చాను
కరుణించవా నాధా శ్రీకూర్మనాధ.

శ్రీ మహావిష్ణువు వారి దశావతారముల్లో రెండవ అవతారమైన కూర్మనాధుడు పశ్చిమదిశగా వెలయడం ఒక అపూర్వవిశేషం. బలరాముడు శ్రీకూర్మంవచ్చి దర్శించగా ప్రజలు అతనిని దర్శించి మేము కాశీవెళ్లి గంగానదిలో స్నానంచేయుట కష్టం మాకు గంగవంటి జలమును ప్రసాదించమనివేడగా బలరాముడు శ్రీ కూర్మ నా ధు ని ప్రార్థించి నాగలితో భూమిని కొట్టగా గంగఉద్భవించింది - ఆ గంగయే లాంగుల్యనది - నాగావళి ఇటువంటి సంఘటనలతో మహాత్యములతో శ్రీకూర్మనాధస్వామివారి చరిత్ర విన్నకొలదీ వినాలనే ఉంటుంది - శ్రీకూర్మం ఆలయంలోనికివెళ్ళి స్వామివారిని చూస్తూంటే -

- పాట -

శ్రీకూర్మ కమఠపతి ఏమని వర్ణింతు
ఎంతవేడినా - ఎంతపాడినా
ఎరుగలేకున్నాను నీ మహిమలు

ఒకొక్క చూపులో ఒకొక్కరూపంలో
కనిపింతువేమి - పులకింతువేమి
మురారివో - ముక్కంటివో
ఎరుగలేకున్నాను

ఇలలో ధర్మము - స్థాపించాలని
ఎన్నోరూపులు దాల్చావు
ఉర్విని ధరించి రక్షించావు శ్రీకూర్మనాధ
అపురూప సౌందర్యం - నీదివ్యరూపం.

శ్రీకాకుళం జిల్లాలో మరొక పుణ్యక్షేత్రం ముఖలింగం ఈ దేవాలయ ఆధ్యాత్మికచరిత్ర ఆసక్తిపూరితమైనది - ఆవేశజనితమైనది - దేవాలయం యెంతో ఆకర్షణీయంగా ఉంటుంది. ఆలయశిల్పం అతి ప్రాచీనమైనది అతి అపూర్వమైనది. ఒకనాడు కళింగదేశానికి రాజధానియై తేజోవిరాజితమై విలసిల్లిన ముఖలింగం చరిత్రను సృష్టించింది. గర్భగుడి ద్వారముముందు ఆద్వారము పట్టని ఒక్క పెద్దగోలెం ఒక భక్తురాలువుంచి ప్రార్థించింది. ఆమె భక్తికిమెచ్చి మధుకేశ్వరస్వామి గర్భగుడిలోనికి ఆగోలేన్ని తనసన్నిధికి రప్పించాడు. ఆగోలేన్ని యిప్పటికీ చూడవచ్చును.

మనది తెలుగు దేశం అంటే త్రిలింగదేశం - త్రిలింగాల్లో ముఖలింగం ఒకటి శ్రీశైలం —దాక్షారామ — ముఖలింగం ఈ మూడులింగాల మధ్యనున్న దేశమే త్రిలింగదేశము చరిత్ర ఏమిచెప్పిన ముఖలింగం ఒక మహత్తర క్షేత్రం. శివరాత్రినాడు బ్రహ్మాండమైన యాత్ర జరుగుతుంది వేలాదిభక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకొంటారు.

మంగళాకృతియైన శ్రీముఖలింగమూర్తి మధుకేశ్వర స్వామి నామధేయంతో - ఈ క్షేత్రంనుండి వెదజల్లుతూన్న తెలుగుకీర్తి, గంగానదీతీర పవిత్ర ధరిత్రిమీద వెలసిన కాశీవిశ్వేశ్వరుని మరిపిస్తాడు -

పద్యం

రంగారు వంశధారా తరంగాలు మె
ల్లగ మృదంగాలుగా లయలుకలుప
సింగారమొలికించు చిఱుత జాబిలిరేఖ
తలనుండి వెండివెన్నెలలు కురియ
సగము మేనవసించి జగములేలెడితల్లి
గిరిజాకుమారి కాపురము సేయ
నాల్గు మోములవేల్పు నారాయణునిగూడి
సంగీత వాద్యాల సభలుదీర్ప
ప్రమథగణములు భక్తితో పరవశింప
నవనవమ్మగ మధుర తాండవముసేయ
మంగళాకృతి శ్రీ ముఖలింగమూర్తి
దిశలవెదజల్లు నిరతమ్ము తెలుగుకీర్తి.

తోటపల్లి

శ్రీకాకుళం జిల్లాలో మరొక అద్భుతమైన సంఘటన
శ్రీకాకుళంనుండి పార్వతీపురం వెళుతూండే దారిలోని తోటపల్లి వంతెనవద్ద నాగావళి కుడి ఎడమ కాల్వాలు త్రవ్వ బడ్డాయి - ఈ వంతెనముందు ఒకే ఒక స్థలంలో బస్సులు బండ్లు బోర్లాపడడం పరిపాటయింది ఐతే మనుష్యులకు మాత్రం ఏ అపాయం జరగడంలేదు. ఆ స్థలమహాత్మ్యం ఏమిటో ఎవరికితెలుసు ? ఆ మహాత్మ్యం ప్రదర్శించడానికి భగవంతుడే నిర్ణయించుకోవాలి! ఎడమకాల్వ రోడ్డువెడల్పు చేయడానికి త్రవ్వుతూవుండగా - ఒకదగ్గర మూడుచెట్లు నక్కెరిచెట్టు, తుమ్మచెట్టు, రెల్లచెట్టు కలిసివున్నాయి. వాటి మధ్య, చెట్టుకొట్టి పుట్టత్రవ్వగా దానిక్రింద సర్పాలంకార అభరణ సుందరభూషితుడైన శ్రీనివాసుని రాతివిగ్రహం దరహాసచంద్రికలు ప్రసర్పిస్తూ కనబడింది. ఆ స్థలం ఈనాడు ఒక యాత్రాస్థలమైంది. వేంకటేశ్వరస్వామివారి అలయం కట్టబడింది. శ్రీనివాసనగర్ అని నామకరణం చేయబడింది. వేలాది యాత్రికులువచ్చి స్వామివారిని దర్శించి, శ్రీనివాసుని రాతివిగ్రహంచూచి భక్తి వినయ సంభ్రమాశ్చర్యాలు ప్రదర్శిస్తున్నారు.

వింతకాంతులు విరజిమ్మె ఈ విగ్రహం -

— పాట —

వింతకాంతుల విగ్రహాన్ని - ఎవరు చెక్కినారు ?
ఏ శిల్పి చెక్కినాడు ? - ఏనాడు చెక్కినాడు ?

నాగావళి జలతరంగాలలో
పాదపద్మములను ఎవరు కడిగినారు ?
పద్మావతి నీపాదములొత్తగ పరవశించినావా ?
అలివేలుమంగ సేవలుచేయగ పులకరించినావా !

తోటపల్లి తోటలోన - మూడుచెట్ల మధ్యలోన
నాగేంద్రుని పడగక్రింద పవళించినావా ?
మైమరచి పవళించినావా ?
దేవా పవళించినావా ? స్వామీ పవళించినావా ?

ధనములేక తిరుమల చేరలేక, బీదజనుల భక్తావేశము
చెవులసోక చెట్లమధ్య దాగినావా శ్రీనివాసా !
కలలోకనిపించి అలలుప్రక్కన వెలసినావా ! ?

పిలిచినవెంటనే పలుకుతావని
గజేంద్రుడేనాడో చెప్పినాడు
అందులేడని ఇందుకలడని
సందేహమువలదు వలదని
ప్రహ్లాదుకోరగ స్తంభంలో అవతరించలేదా ?

అందుకే ....
మనిషిలోని గుడికట్టి
మనసులోన నిదురించి
ఏటిఒడ్డున ఏడుకొండల పుణ్యఫలము
కల్పించినావా శ్రీనివాస తిరుమలేశ ? !

భక్తులపాలిటి కారుణ్యమూర్తి
నీవేనయ్యా - శ్రీనివాస, తిరుమలేశ !

వేంకటేశ్వరస్వామివారు అంటారు - నా భక్తు
నన్ను కొలిచినచోట, ఏడు కొండలు ఉంటాయి, అక్క
నేను ఉంటాను. ప్రతివారు తిరుపతివచ్చి నన్ను దర్శిం
గలరా? అందుకే నేను అక్కడక్కడ వెలుస్తూవుంటాను
ఆచోటల్లా పవిత్రమగు తిరుపతి అనే భావించాలి. అందు
ఒక భక్తుడు తోటపల్లిగ్రామంలో నాగావళిప్రక్క వెలసి
శ్రీనివాసునితో యిలా అంటున్నాడు -

పాట

తోటపల్లివాసా శ్రీ శ్రీనివాసా
సప్తగిరులుదాటి నడిచివచ్చితివా
మాయందు కృపగలిగి వేంచేసినావా

నాగావళి సలిల కళ్యాణరాగాన
శంకరాభరణాది ఆభరణభూషితా
పాలింప నీవిచట వెలసినావా
మా మొరాలింప యిట నిలచినావా

నీదివ్యదృష్టిలో తోటపల్లిస్థలి
నీలీలహేలలో పుణ్యభూమియేయిది
తరియింప నీవిచట వెలసినావా
కరుణించ నీవిచట నిలచినావా

రవికోటితేజా తోటపల్లివాసా
కారుణ్యమూర్తి తోటపల్లివాసా
సౌందర్యమూర్తి శ్రీ శ్రీనివాసా
శరణం నీవేశరణం
శరణం నీవేశరణం!

శక్తి ఉన్నవాళ్లు ఏడుకొండలుదాటి శ్రీ వేంకటేశ్వరుని దర్శిస్తారు. వారు కేవలం భక్తికొరకేగాక, చేసిన పాపాలు క్షాళనం చేసుకోడానికి గుండుచేయించుకొని, లెంపలు వాయించుకొని, గోవిందా గోవిందా, ఏడుకొండలవాడా కాపాడుతండ్రీ అని అంటూంటారు. కాని, వారుభావించేది ఆపదల మొక్కు తీర్చు దేముడు ఏడుకొండలవాడని అనుకుంటారుగాని, ఏడుకొండలవాడు సంగీత ప్రియుడని బహుకొద్దిమందికే తెలుసును. సప్తగిరులు - సప్తస్వరములు.

— పాట —

సప్తగిరులు సప్తస్వరములై పలుక
ఏడుకొండలవాడు ఎలుగెత్తి పాడాడు
అలివేలుమంగమ్మ రా అంటు పిలిచాడు
రా అంటూ పిలిచాడు

కొండలన్నియుచేరి కుహూ కుహూ అని పాడితే
మంగమ్మగొంతని మైమరచి శ్రీపతి
ఆనందధామంలో ఆటలాడేడమ్మ

శంఖము పూరిస్తే రాగమైపలికింది
చక్రము త్రిప్పితే తానమై పలికింది
వైకుంఠుని హస్తమే పల్లవై పాడింది

(స్వరము)

సప్తస్వరములే - సప్తగిరులై వెలయ
కొండలరాయుడె - సంగీతప్రియుడై నిలిచాడు




Arasavilli Suryanarayana Temple, Srikakulam



Srikurmamu Temple, Srikakulam District




Mukhalingamu Temple, Srikakulam District



Srikakulam Rudrakoteswara Temple



Bhadrachala Ramulavari Temple



Tirupathi Tirumala Temple



Srisailam Temple



Vijayawada Sri Kanaka Durga Temple



Kodanda Rama



Swami Ayyappa

శ్రీకాకుళం - రుద్రకోటేశ్వరుడు

శ్రీకాకుళంలో శ్రీ రుద్రకోటేశ్వరస్వామివారి ఆలయం ఆంధ్రప్రదేశ్‌లో ప్రసిద్ధిచెందిన దేవాలయం. ఒక లింగం వినా, కోటిలింగములు వెలసిన నాగావళి తీరంలోవున్న సుప్రసిద్ధ దేవాలయం, పెద్ద నందికూడా ఉన్నది.

ఇది బలరాముని ప్రతిష్ఠ, హత్యాపాతక విమోచనకై ఐదు శివలింగములను నాగావళీనదీతీరంలో ప్రతిష్ఠించెను. ఒరిస్సాలో పాయకపాడు, పార్వతీపురందరి గుంప, పాల కొండదరి సంగాం, శ్రీకాకుళంనగరము, శ్రీకాకుళంనకు 3 మైళ్ళదూరంలోనున్న మోఫస్‌బందరు (కళ్లేపల్లి) స్థలాల్లో ఈ ఐదు శివలింగములను ప్రతిష్ఠించెను. అతని ఆయుధం నాగలి - ఆ నాగలివెంట నీరు ఉద్భవించి పారినందున నాగావళినది అయింది. బలరాముడు శ్రీకాకుళంలో శివ లింగాన్ని ప్రతిష్ఠచేసేటప్పుడు

"విజితేంద్రియ విబుధార్చిత
విమలాంబుజ చరణా
భవనాశన భయనాశన
భజతాంకిత మునిపోషణ
మదనాంతక శరణం
శివశంకర శివశంకర - శంభో శివశంకర
పాహిమాం - పాహిమాం"

^<u>*Poem Composed by Sri Thimmaraju Veerabhadrayya*</u>

రజతగిరిలో గంటలన్నీ మారుమ్రోగాయి
జగజ్జనని కాలిమువ్వలు ఘల్లుమన్నాయి
పరమశివుడు నాట్యమాడగ ముందుకురికాడు
ఫాలనేత్రం పలకరించింది, ఢమరుఝూంకృతి ఆలపించింది
ఝణ తక ఝం తిణి - ఝూం తక్కిట, తక తక
రక్ష క్షర మహాదేవ క్షమస్వ కరుణాలవాల
ఈశ్వర పరమేశ్వర - మహేశ్వర కోటేశ్వర, రుద్రకోటేశ్వరా !

శ్రీ రుద్రకోటేశ్వర ఆలయంలో జేగంటలు మ్రోగాయి దీపాలు వెలిగాయి, నందీశ్వరుడు స్వాగతమన్నట్టు నిలచాడు. సమస్త ఐశ్వర్యములు ప్రసాదించే రుద్రకోటేశ్వరుడు ఉద్భవించేడు.

- పాట -

శ్రీకాకుశేశ్వరా రుద్రకోటేశ్వరా
నినుకొలుచు భక్తులను కాపాడవయ్యా
కైలాస శిఖరాన గిరిజాసమేతమై
ప్రళయతాండవమూర్తిగా వెలసినావు
నీకీర్తి నీమహిమ ప్రస్తుతించుటకు
ఈజన్మచాలునా గంగాధరా హరా ! ?
గంగాతరంగాల గలగలాసవ్వడిలో
నాగావళి అలల కలకల నవ్వులలో
బలరామ పాప ప్రాయశ్చిత్తమొనరింప
లింగరూపముదాల్చి వేంచేసినావా
ఢమఢమా ఢమరుకల ఝూంకార నాదంతో
శివతాండవ కింకిణీ రవళిలో
పంచాక్షరీమంత్ర ఓంకారనాదంలో
అరుదెంచినావా - రుద్రకోటేశ్వరా
వేంచేసినావా - రుద్రకోటేశ్వరా

— (టి. వీరభద్రయ్య)

శ్రీ కోదండరామస్వామి ఆలయం

శ్రీకాకుళం పట్టణంలో చెప్పుకోతగ్గ ఆలయం శ్రీ కోదం
రామస్వామివారి ఆలయం. రామాలయంగాని రామమందిర
లేని ఊరుగాని, గ్రామంకాని మనకు కనిపించదు.

అందుకే, రామాయణం -

ఒక జాతికేకాదు, అన్నిజాతులవారికి
ఒక మతానికేకాదు, అన్నిమతాలవారికి
ఒక కులానికేకాదు, అన్నికులాలవారికి
ఒక కాలానికేదు, అనంతకాలానికి
ఆదర్శగ్రంథంగా నిలిచిపోయింది.

రామాయణంలో ఒక రమ్యత, ఒక విశిష్టత కనబడ
తుంది. యుద్ధాలుచేసేటప్పుడు - కొడుకులు తండ్రులకు
తమ్ములు అన్నలకు, భార్యలు భర్తలకు సహాయం చేస్తారు
కాని, రామాయణంలో ఉడతలు, కోతులు, పక్షులు, జంత
వులు, మానవరూపంలోవున్న రామునికి సహాయం చేస్తాయి
కారణం ? ...

అసత్యంమీద సత్యం జయించడానికి
అన్యాయంమీద న్యాయం నిలవడానికి
అధర్మంమీద ధర్మం నెగ్గడానికి సహాయంచేసాయి

అందుకే, రాముడు సార్వజనీన ఆరాధ్య దైవమయ్యాడు
జగదభిరాముడయ్యాడు.

— పాట —

రామ జగదభిరామా
నమ్మితినిన్నే సర్వమునీవె
నీరూపంచూస్తే ఆనందం
అది కలిగించునులె చైతన్యం
నాలో విరిసిన కుసుమములు
మాలనుచేసి వేసెద రామ
నీ అభయంచూపిన కోదండం
అది కలిగించునులె ఉత్తేజం
ఆజానుబాహు అరవిందనేత్రి
కౌసల్యపుత్ర రామా
కోదండరామ కళ్యాణరామ
జగదభిరామ రామా !

ఇసకలో పిచికగూళ్లుకట్టి, పడవేసి యిసుకలో కలిపి వేసినట్లు, జగన్నాటక సూత్రధారుడైన పరమేశ్వరుడు ప్రపంచాల్ని సృష్టిస్తూంటాడు - తిరిగి పంచభూతముల్లోనే కలిపివేస్తూంటాడు. ఆయనకు అది ఒక లీల, అది ఒకహేల

ఒకరోజున పరమాత్ముడు తనచుట్టూవున్న పరివారాన్ని పిలిచి, భూమిమీద మరోప్రపంచాన్ని సృష్టిస్తున్నాను. భూలోకానికి వెళ్లి అక్కడ హాయిగాగడిపి రండిని ఆజ్ఞాపించాడు.

మీకు 30 సంవత్సరాలు ఆయుర్దాయం యిచ్చాను వెళ్లం
అని మరొకసారి ఆజ్ఞాపించాడు - హర్షధ్వానాలతో అందర
బయలుదేరారు. కాని, ఒక మూలన ఒక గాడిద నిలబ
ఉండటం పరమేశ్వరుడు చూచి "అంతా వెళ్తూంటే నువ్వ
ఉండిపోయావేం" అని ప్రశ్నించాడు. అందుకు, గాడి
"ప్రభూ, నేను ఎంతెంతో ఎన్నెన్నో బరువులు మొయ్యాలి
సరిగా గడ్డిపెట్టరు, నీరు యివ్వరు, 30 ఏండ్లు ఈ దుర్భ
జీవితం ఎలాగడపడం - కనికరించి నాకు ఆయుర్దాయ
తగ్గించండి" అని వేడగా, పరమేశ్వరుడు కనికరించి "స
నీకు 18 సంవత్సరాలు ఆయుర్దాయం యిచ్చాను వెళ్లన్నాడు
వెనుక కాళ్లు జాడించి గాడిద వెళ్లిపోయింది.

పరమేశ్వరుడు మరొకమూలన కుక్క నిలబడడం
చూచాడు, యిలా రా అని పిలిచి, ఏం ఉండిపోయావ్ అని
ప్రశ్నించాడు. స్వామీ, నాపేరు డాగ్, తమరు గాడ్ అంటే
మీపేరుకి ఆపోజిట్ - ఇంతకీ, యజమానిని చూచుకుంటూ
యింటిని కాచుకుంటూ, దొంగొస్తే అరచుకుంటూ జీవితం
గడపాలి - 30 సంవత్సరాలు ఈనరకం ఎలాభరించను,
నాకు అంత ఆయుర్దాయం వద్దు, తగ్గించండని ప్రార్థించగా
పరమేశ్వరుడు జాలిపడి, సరే నీకు 12 ఏండ్లు ఆయుర్దాయం
యిచ్చాను వెళ్లన్నాడు. తోకాడిస్తూ కుక్క పరుగెత్తింది.

మరొకమూలన కోతివుండడం పరమేశ్వరుడు పరికించి
"ఏం ఉండిపోయావ్" అని అడిగాడు. 30 ఏళ్లంటే మాటలా

స్వామీ, ఏ కాయో పండో తిని బ్రతకవలసిన వాళ్లము, వార్ధక్యంలో ఒక కొమ్మనుండి మరొక కొమ్మకు గెంతడానికి కాళ్లలో సత్తువుండదు - పట్టుకొందుకు చేతుల్లో చేవుండదు, దయవుంచి నాకు ఆయుర్దాయం తగ్గించండి ప్రభూ అని దీనంగా వేడుకుంది. ఇది సబబే అనుకొని పరమేశ్వరుడు సరే, నీకు 20 యేండ్లు ఆయుర్దాయం యిచ్చాను అనిచెప్పగా కోతి కిచకిచమని సంతోషంతో వెళ్లిపోయింది.

అమ్మయ్య అంతా వెళ్లిపోయారు అని అనుకునేసరికి యింకొక మూలన మానవుడు కనిపించాడు. ఏం నువ్వుండి పోయావ్ అని పరమేశ్వరుడు ప్రశ్నించగా, అంత మానవుడు దేవా! 30 యేండ్లు నాకు ఎలా సరిపోతుంది - పిల్లల్ని కనాలి, పిల్లలకు పెండిండ్లు చెయ్యాలి, మనుమలను ఎత్తాలి కాబట్టి 80 యేండ్లైనా ఆయుర్దాయం యివ్వమని వేడుకొనగా సరేలే నీకు 80 యేండ్ల ఆయుర్దాయం యిచ్చానన్నాడు. మానవుడు సంతోషాన్ని ప్రదర్శించబోగా - 80 యేండ్ల జీవితం, అంటే అర్ధమైందా అని పరమేశ్వరుడు ప్రశ్నించగా మానవుడు తెల్లమొహంవేసాడు. నీకు అర్థం కాదు నేనే చెబుతాను విను అన్నాడు పరమేశ్వరుడు

నేను యిచ్చిన ముప్పై సంవత్సరాలు అందరితోను హాయిగా గడుపుతావ్. తర్వాత గాడిదకు యిచ్చిన 18 సంవత్సరాల ఆయుర్దాయంతో నీవు గాడిదలా సంసారపు బరువు మోస్తుంటావ్ తర్వాత కుక్కకుయిచ్చిన 12 సంవత్సరాల

ఆయుర్దాయంతో - యింటిని, ఆస్థిని, కుక్కలా కనిపెట్టుకొ
ఉంటూంటావ్ అంటే 30, 18, 12 సంవత్సరాలు, మొత్త
60 సంవత్సరాలుకు షష్టిపూర్తి ఔతుంది. ఇహ, 20 సం
త్సరాలు కోతికిచ్చిన ఆయుర్దాయంతో, నువ్వు కోతిరూపు
కోతిచేష్టలు చేస్తూంటావ్ - మనమలు, తాతా పీతా అంటు
హేళనచేస్తూంటారు. నీకు చిరాకు పరాకు వస్తుంది, యి
నీ 80 సంవత్సరాల జీవితం. వెళ్ళన్నాడు పరమేశ్వరుడు.

అంత, మానవుడు దేముని పాదాలమీద పడి, నేన
మానవుణ్ణి, అజ్ఞానుణ్ణి, గాడిదకు కుక్కకు కోతికి ఉన్నం
ఇంగితజ్ఞానం నాకు లేకపోయింది. 80 సం॥రాలు ధనంతో
పిల్లలతో విలాసంగా జీవితం హాయిగా గడుపుదామని
భావించాను - అది నరకప్రాయమైన సంసారజీవితమని
తెలుసుకోలేకపోయాను - ప్రభూ! ఈ నరకకూపంనుండి
విముక్తి అవడానికి మార్గం చూపండి అని ప్రార్థించి, తన
కన్నీళ్లతో పరమేశ్వరుని పాదాలు తడుపగా, అంత పరమే
శ్వరుడు "లే మానవుడా, భయం వదులు, నీ కర్మను నీవ
చేస్తూ, జీవితం సాగించు - గీత ఏంచెప్పింది"

యేతు సర్వాణి కర్మాణి - మయి సన్న్యస్య మత్పరాః
అనన్యే నైవ యోగేన - మాం ధ్యాయన్త ఉపాసతే॥

పాప పంకిలంనుండి మానవుడు బయటపడాలంటే, రామ
స్మరణతప్ప మరొకటిలేదు అని పరమేశ్వరుడు చెప్పెను.

హరే రామ హరే రామ రామ రామ హరే హరే
హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే

సమాప్తం

శ్రీ శైల మల్లికార్జునస్వామి

— పాట —

శ్రీశైలవాసా - మల్లికార్జునస్వామి
ఓంకార సంజాతుడా - భ్రమరాంబ హృదయేశుడా
శ్రీశైల గిరినుండి - సిరులుకురిపించు
నిమకొలుచు భక్తులకు - మేలుకలిగించు

1. ఒకవైపు కుంకుమబొట్టు - ఒకవైపు విభూతికట్టు
అర్ధనారీశ్వరా - అరుదెంచినావా
శ్రీశైల గిరియే - నీకు స్థిరవాసము
పుణ్యఫలమందించు - శిఖరాగ్రము

2. శ్వేతగంగయై కృష్ణవేణీతల్లి
తకధిమిత తకధిమిత తాళమువేయ
నటరాజమూర్తివై తాండవముచేయ
కైలాసమేవచ్చి - శ్రీశైలమైనిలిచి
కల్పతరువై నిల్చెర - భక్తులకు కల్పతరువై నిల్చెర

3. శ్రీశైలమెక్కడ - కైలాసమెక్కడ
నినుచూచు భాగ్యమ్ము - ఏనాడుకలుగు
కనుమూసి ధ్యానించి ప్రార్థించినంతనే
కనులముందర కదులు మల్లికార్జునుడా॥

కనకదుర్గ

— పాట —

కనకాచలంలో నివసించు కాత్యాయనీ
క్రిష్ణానదీస్థలిని కనకదుర్గయైవెలసినావా
జగములే ఏలెడు శ్రీకల్పవల్లీ
చల్లనీచూపులు ప్రసరించుతల్లీ

1. కైలాసగిరినుండి జారినపువ్వా
వదనాన నిలచిన నీ పసిడినవ్వా
నీలోన జనియించు ఓంకారనాదం
మాలోన ఉదయించు నీదివ్యరూపం
అజ్ఞానతిమిరము పారద్రోలమ్మా
కరుణించి మముబ్రోవు కనకదుర్గమ్మా

2. భక్తిని తలచి కొలిచేవారికి
సౌమ్యంగా కనిపిస్తావా
ద్వేషం క్రోధం ఉండేవారికి
ఉగ్రరూపిణిగ కనిపిస్తావా
జనన మరణములు చిత్రిణచేసే జగన్మాతవమ్మా
జన్మజన్మలకు నినుకొలిచే జన్మను యివ్వమ్మా
దుర్గమ్మా - కనకదుర్గమ్మా !

భద్రాద్రి

— పాట —

అదిగో గౌతమి - ఇదిగో భద్రాద్రి
రామదాసు నిర్మించిన ఆలయం
సీతారాముల స్థిరవాసం
భద్రుని బ్రోచిన పావన నిలయం

1. పావని గౌతమి కదలగ
అరుణకాంతి వెదజల్లగ
భద్రాచలమె భక్తికిమూలం
భక్తకోటికది పుణ్యతీర్థం

2. అందగాడమ్మా - శ్రీరాముడు
ఎంతటి అందగాడమ్మా
ఆజానుబాహుడమ్మా
అరవిందనేత్రుడమ్మా
కోదండరాముడమ్మా
కారుణ్యధాముడమ్మా
సీతమ్మ వలచిన - గోపన్నకొలిచిన
భద్రునిబ్రోచిన - శ్రీరాముడు
శంఖ చక్రధారుడు.

స్వామీ అయ్యప్ప

— పాట —

అయ్యప్ప - అపూర్వరూప
సుందర శోభిత దీప
హరిహర రూపము కనిపించె
శివకేశవ గీతము వినిపించె

1. సప్తస్వరములు మీటితినయ్య
అయ్యప్ప అని వేడితినయ్య
శబరిమాలతో కటికనేలపై
తపించితినయ్యా - వరదయ్యా - రావయ్యా

2. అరిషడ్వర్గం అణిగించు
అఖండ విద్యలు కలిగించు
సర్వమతముల దేవా నీవే
నీదయ నాపై చూపుమా

3. హరిహరరూప అయ్యప్ప
హరహరిరూప అయ్యప్ప
హరిహర తనయా అయ్యప్ప
కలియుగవరదా అయ్యప్ప
అయ్యప్ప స్వామి అయ్యప్ప
అయ్యప్ప స్వామి అయ్యప్ప

Sri Thimmaraju Venkata Siva Rao

(By VISSA APPA RAO)

Sri Timmaraju Venkata Siva Rao was born on the 24th November 1913 on Karthika Powrnami Day at Visakhapatnam o. He had his School Education at CBM Mission High School, Visakhapatnam and later on B.A. Education at Mrs. AVN College, Visakhapatnam. He was a Jamindar of Regulapadu, Srikakulam district. He was maintaining a motorcar and took around Visakhapatnam in his car Noble Laureate poet Sri Rabindranath Tagore when the poet visited Visakha.

He wrote a drama " Miss Prema B.A." and put on boards the drama at Srikakulam, Kakinada, Rajahmundry and Eluru. In this drama Sri Ch. Narayana Rao took on the role of hero and Srimati Anjali Devi as heroine. Later on he wrote another Prahasanam (Play-let comedy) entitled "Cinema Rani" and put on boards this drama. In this drama Smt. Anjali Devi took the role of heroine. This drama was presented at Madras and Sri PV Rajamannar, Former Chief Justice presided over the function.Sri Siva Rao also wrote other popular dramas "Veeramangalyam, Tyagam, Mattilomanikyam, Demudu, Bhukampam, Prajaratham etc". Veeramangalyam was broadcast over Visakhapatnam, Cuddapah, and Madras Akasavani stations. The other dramas were broadcast over Viakhapatnam Akasavani station.



In 1947 on the occasion of India's Independence he started publishing an English and Telugu News Weekly "Mahodaya Patrika" from Srikakulam. In 1952 he set up Mahodaya Power Press at Srikakulam and started printing his Mahodaya Weekly from this press. When a conference was held under the auspices of Andhra Pradesh Small News Papers Association at Srikakulam, Mahodaya Patrika weekly was adjudged as the Best Small News Paper. In this connection Former Chief Justice of Andhra Pradesh High Court, Sri C. Ramaswamy honoured Sri Siva Rao with New Clothes.

He published a special edition of Mahodaya on the occasion of launching "Jala Usha" ship at Visakhapatnam by Sri Jawaharlal Nehru and presented a copy to him. He also released special issues of Mahodaya and presented them to Sri VV Giri, and Smt. Indira Gandhi. His Mahodaya completed its Golden Jubilee in 1997. Its publication was restarted again in 1999 and now going strong. Sri Siva Rao was also an active Correspondent of Andhra Prabha and Indian Express News Papers at Srikakulam for over 40 years.

Sri Siva Rao was also a prolific writer of verse and prose. He wrote "Andhra Jati Neelam" and staged it as a musical production in the presence of Sri Neelam Sanjeeva Reddy when he was the President of India. His other verses "Vamsadhara Tarangalu" and "Panchayati Veena" were produced as musical presentations and presented before the public at several places and also broadcast over Akasavani (Visakhapatnam Station). His Verse, a devotional composition "Andhra Desa Devalaya Vaibhavam" was released as a Gramophone Record and also broadcast over Akasavani. He wrote many Patriotic Songs and published their compilation as "Viswaradham". He also wrote other story songs "Ambedkar, Rotary India, Vanalakshmi, Yuvakarshaka etc."

Sri Siva Rao gave encouragement and promoted Cine Artists Sri Ravi Kondala Rao and Smt. Radha Kumari, Playback Singer Sri Anand, Music Director Sri Bandaru Chitti Babu, Light Music and Harikatha Singer Sri Dusi Banerji, Mridangam Player Sri Somayajulu and many other artists. He also celebrated the Shasti Purti Mahotsavam of Karnatic Violin Maestro Sri Dwaram Venkata Swamy Naidu at Srikakulam and honoured him in a Public Function. Under Lalitakala Samiti he also arranged Music Concerts and Introduced to the Public of Srikakulam famous Karnatic Artists like Smt. M.S. Subbalakshmi (Vocalist), Sri Chitti Babu (Veena Player), Sri Dwaram Venkata Swamy Naidu (Violinist), Sri Balamurali Krishna (Vocalist), Sri Daliparti Pitchahari (Nadaswaram Player), Smt.DK Pattammal (Vocalist), Smt. M.L Vasantha Kumari (Vocalist), Sri Madura Mani Iyer (Mridangam Player) and many others. Sri Siva Rao Encouraged and promoted the establishment of "Sukumar Orchestra" at Srikakulam. This Group had Sri Ravi Kondala Rao, Sri Bandaru Chitti Babu and Sri Dusi Banerji and other artists. This Group initially Presented on Stage Sri Siva Rao's Verses and Dramas and also broadcast them through Visakhapatnam Akasavani. This Orchestra is growing strong in popularity and toured many places in Andhra Pradesh and South India and also U.S.A. and is now 44 years in existence.

Sri Siva Rao was an active Member and Secretary of the Srikakulam Rotary Club. He actively participated in many Socio-welfare programmes along with Sri Boddepalli Rajagopala Rao who was the Congress M.P. from Srikakulam for 30 years and Sri Ippili Joga Rao, Trustee of the famous Arasavilli Surya Narayana Swamy Temple of Srikakulam. He was an enthusiastic player of Billiards, Bridge and Tennis at the Cosmopolitan Clubs of Rajahmundry and Srikakulam. He made an All India Tour by Road in his motorcar APB 614.

Sri Siva Rao is the Grandson of Rao Bahadur Sri Thimmaraju Venkata Siva Rao who was the First Srikakulam Municipality (1905-1915), who established a Trust to Scholarships Annually to Needy and Promising Young Students. Under this Scholarship Scheme Sri Bhogaraju Pattabhi Sitaramayya who later became President of the Congress Party of India. Sri Tenneti Suryanarayana, who later became a great Scholar and Principal of Colleges. Mathematics Wizard Sri Ramaswamy and many others who later became Academicians, Administrators and Statesmen in Public Life were the Beneficiaries.